తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
7 ఏప్రిల్ 2026
పేజీలు : 08
Follow :



# యాలాల మండలంలో ఐదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

- **ప్రైవేట్ పాఠశాలల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేత.**
- **ఎంఈఓ మహి పాల్ రెడ్డి :**




**యాలాల ఎప్రిల్ 6(జనంసాక్షి) :** యాలాల మండలంలో ఎం ఆర్ పి, ఎంఈఓ ఆధ్వర్యంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ఐదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను ఏప్రిల్ 4న విజయవంతంగా నిర్వహించారు. అందులో భాగంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు బహుమతులు సోమ వారం ప్రధానం చేశారు. మండలంలోని గౌతమి మోడల్ స్కూల్, ప్రతిభ హై స్కూల్, అక్షర స్కూల్, శ్రీ విశిష్ట స్కూల్, త్రినీతి, వాగ్దేవి పాఠశాలలకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎంఈఓ ఎస్. మై పాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో మెడల్స్, ప్రశంస పత్రాల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంపై పాఠశాల యాజమాన్యాలు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇలాంటి పరీక్షలు విద్యార్థుల్లో పోటీ తత్వం, జ్ఞాపకశక్తి, అవగాహన శక్తి పెంపొందించడంతో పాటు గణితంలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి టాలెంట్ టెస్టులను సంవత్సరానికి కనీసం మూడు సార్లు నిర్వహించాలని పాఠశాల యాజమాన్యాలు సూచించగా, ఎంఈఓ కూడా వచ్చే ఏడాది మరింత విస్తృతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు అందరు సహకరించినట్లు అధికారులు పేర్కొన్నారు.



## ప్రైవేటు మెడికల్ కళాశాల అక్రమ
# అధిక ఫీజు వసూళ్ళను అరికట్టాలి

**సిపిఐ (ఏం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి**

**ముషీరాబాద్, ఏప్రిల్ 06 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు మెడికల్ కాలేజీలలో యాజమాన్యం విద్యార్థుల నుండి నాలుగున్నర సంవత్సరాలకు బదులుగా ఐదు సంవత్సరాలకు అక్రమంగా అదనపు ఫీజులు వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ, ఉపసంహరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఏం) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేర కు రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు మెడికల్ కాలేజీలలో 2091 మంది బి కేటగిరీ విద్యార్థుల నుండి రూ. 11, 50,000లు, 872 మంది సి కేటగిరీకి చెందిన విద్యార్థుల నుండి రూ.23 లక్షల నుండి 26 లక్షల వరకు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై 209 కోట్ల రూపాయల రిజిస్ట్రార్ ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్స్ కు అధిక ఫీజులు వసూలు చేయరాదని సర్క్యులర్ జారీ చేసినా, ప్రయివేటు యాజమాన్యాలు యధావిధిగా వసూలు చేయడం, , ప్రైవేటు మెడికల్ కాలేజీ యాజమాన్యం రాజకీయ పలుకుబడి కలిగిన వారే యజమానులుగా వుండటం వల్ల తమ రాజకీయ ప్రాభల్యంతో, అధికార పార్టీ అండదండలతో బెదిరింపులకు దిగుతున్నారన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకొని అక్రమంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న సదరు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ఇప్పటి వరకు విద్యార్థులను నుండి అదనంగా వసూలు చేసిన ఫీజులను వెంటనే తిరిగి విద్యార్థులకు యిప్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం తెలంగాణ రాష్ట్రకమిటీ డిమాండ్ చేసింది.

## అనిరా చారిటబుల్ ట్రస్ట్ అండ్ యూనివర్సిటీ గ్లోబల్ ఒలంపియాడ్ సంస్థ విద్యార్థుల అవార్డు అందించడం గర్వకారణం

**దుర్గం చెరువు గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్**

**మోమిన్ పేట ఏప్రిల్ 6 ( జనం సాక్షి) :** దుర్గంచెర్వు గ్రామనికి చెందిన మహేందర్‌కు నిన్న అనిరా చారిటబుల్ ట్రస్ట్ ఢ యూనివర్సిటీ గ్లోబల్ ఒలంపియాడ్ సంస్థ వారి నుండి విద్య రత్న అవార్డు అందుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా దుర్గంచెర్వు గ్రామ సర్పంచ్ లచ్చవొళ్ళ లావణ్య మెహన్, దేవులయ కమిటీ చెర్మెన్ ఎం రమేష్ పటేల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌండ్ల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశం, ఉపసర్పంచ్ సరియా లాలమద్, మాజీ దేవులయ చేర్మెన్ శాంటప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ,దేవాలయ కమిటీ మెంబర్ జంగన్న, వార్డు మెంబర్ ఆనందం,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింలు, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ జనార్దన్, హిమాం మరియు గ్రామ పెద్దలు పాల్గొని మహేందర్ కు అవార్డు సందర్భంగా శాలువాలతో సత్కరించడం జరిగింది. మరియు మన గ్రామనికి ఇలాంటి ఇంకేన్నో అవార్డులు తీసుకురాగలరని అభినందించడం జరిగింది.

## పదవి కాలం ముగిసినా మాజీ కార్పొరేటర్ల
# హవా తగ్గడం లేదు

- **అధికారిక కార్యక్రమాల్లో వారిదే పెత్తనం.. ఎమ్మెల్యేల వెంట 'షాడో' కార్పొరేటర్లు**
- **అభివృద్ధి పనుల వద్ద, సమీక్షల్లో అధికారులపై హడావుడి.. ప్రోటోకాల్ ఉల్లంఘన**
- **సికింద్రాబాద్‌లో మాజీలు ఇంకా 'పదవిలోనే' ఉన్నట్లు వ్యవహరిస్తున్నారు**




**సికింద్రాబాద్, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పాలక మండలి గడువు ముగిసినా మాజీ కార్పొరేటర్ల హవా తగ్గడం లేదు. పదవీ కాలం ముగిసి నెలలు గడుస్తున్నా వారు ఇంకా తాజా కార్పొరేటర్ల మాదిరిగానే వ్యవహరిస్తున్నారు. తమ డివిజన్ పరిధిలోని సమస్యలపై అధికారులకు ఆదేశాలు ఇవ్వడం, అధికారిక కార్యకలాపాల్లో ముందు స్థానం ఆక్రమించడం వంటి చర్యలు కొనసాగుతున్నాయి.

పాలక మండలి గడువు ముగిసిన తర్వాత జీహెచ్ఎంసీ పాలన అంతా స్పెషల్ ఆఫీసర్, కమిషనర్ పర్యవేక్షణలోకి వెళ్లింది. అయితే సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. పదవి పోయినా అధికారం ఇంకా తమ చేతుల్లోనే ఉందన్నట్లుగా కొందరు మాజీ కార్పొరేటర్లు వ్యవహరిస్తుండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**ఎమ్మెల్యేల పర్యటనల్లో మాజీలదే హవా..**

నియోజకవర్గ అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యేలు పలు డివిజన్లలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రోటోకాల్ ప్రకారం అధికారులు వెంట ఉండాలి. కానీ పదవీ కాలం ముగిసిన మాజీ కార్పొరేటర్లు తామేదో ఇంకా పదవిలో ఉన్నామన్నట్లుగా ఎమ్మెల్యేల వెంట నడుస్తూ హల్చల్ చేస్తున్నారు. ఎమ్మెల్యే పక్కన నిలబడి పనులను తనిఖీ చేయడం, అధికారులకు సూచనలు ఇవ్వడం వంటి పనులు చేస్తూ 'షాడో' కార్పొరేటర్లుగా వ్యవహరిస్తున్నారు.

**అభివృద్ధి పనుల వద్ద వారిదే పెత్తనం..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టిన రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులు, చెక్కుల పంపిణీ వంటి అభివృద్ధి కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు నేరుగా పాల్గొంటూ వారిదే అధికారం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కాంట్రాక్టర్లను, వర్క్ ఇన్‌స్పెక్టర్లను ప్రశ్నిస్తూ, తామే ఆ పనులను మంజూరు చేయించినట్లుగా బిల్డప్ ఇస్తున్నారు. ప్రోటోకాల్ ప్రకారం పదవిలో లేని వ్యక్తులు ప్రభుత్వ పనుల నాణ్యతను తనిఖీ చేసే అధికారం లేకపోయినా, క్షేత్రస్థాయిలో వారు చేస్తున్న హడావుడి అధికారులకు తలనొప్పిగా మారింది.

**అధికారులపై పెత్తనం..**

నిబంధనల ప్రకారం కార్పొరేటర్ల గడువు ముగిసిన తర్వాత అధికారులు వీరికి జవాబుదారీగా ఉండాల్సిన అవసరం లేదు. కానీ సికింద్రాబాద్ ప్రాంతంలో కొందరు అధికారులు పాత పరిచయాల వల్లనో లేదా రాజకీయ భయం వల్లనో మాజీలకు వత్తాసు పలుకుతున్నారు. అధికారిక సమీక్షా సమావేశాల్లో, బస్తీ దవాఖానాల తనిఖీల్లో మాజీ కార్పొరేటర్లు అధికారుల పక్కన కూర్చుని సలహాలు ఇస్తున్నారు. దీనివల్ల నిజమైన అధికార యంత్రాంగం స్వేచ్ఛగా పనిచేయలేక పోతోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**రాజకీయ ఉనికి చాటుకునే ప్రయత్నం..**

రాబోయే ఎన్నికల్లో తమ టికెట్ సుస్థిరం చేసుకోవాలనే ఆరాటంతోనే నేతలు ఇలా చేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రజల్లో తమ పట్టు కోల్పోకూడదనే ఉద్దేశంతో, చిన్న సమస్య పరిష్కారమైనా అది తమ వల్లే జరిగిందని సోషల్ మీడియాలో భారీగా ప్రచారం చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిధులతో, ఎమ్మెల్యేల సహకారంతో జరిగే పనులను తమ సొంత విజయాలుగా చిత్రీకరించుకోవడం ద్వారా ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.

సికింద్రాబాద్ నియోజకవర్గంలో మాజీ కార్పొరేటర్ల ఈ 'షాడో' వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పదవి ముగిసిన తర్వాత కూడా అధికార యంత్రాంగంపై పెత్తనం చేయడం సరైనది కాదని, ప్రోటోకాల్ ప్రకారం వ్యవహరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి మాజీ కార్పొరేటర్లు అధికారిక కార్యకలాపాల్లో జోక్యం చేసుకోకుండా చూడాలని సంబంధిత వర్గాలు ఆశిస్తున్నాయి.



## రుద్రారంలో ఉపాధి హామీ పనుల ప్రారంభం

- **ప్రజలు 120 రోజుల పనిని సద్వినియోగం చేసుకోవాలి.**
- **గ్రామ సర్పంచ్ గొల్ల ఉలేందర్.**

**ధారూర్ ఏప్రిల్ 06(జనంసాక్షి) :** ఉపాధి హామీ పథకం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులను సోమవారం రుద్రారం గ్రామంలో గ్రామ సర్పంచ్ గొల్ల ఉలేందర్,ఉప సర్పంచ్ కంది ప్రవీణ్ కుమార్ ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొల్ల ఉలేందర్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న 120 రోజుల ఉపాధి అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడంతో పాటు, గ్రామ అభివృద్ధికి కూడా తోడ్పడుతుందని ఉప సర్పంచ్ కంది ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం వేసవి కాలం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఉదయం 10 గంటల వరకు మాత్రమే పనులు నిర్వహించుకోవాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయంలో పనులు చేయకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గొట్టం నర్సిములు. వార్డ్ సభ్యులు కమ్మరి చంద్రయ్య. వెంకటయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రతపై అవగాహన కార్యక్రమం

- జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి



**శంకర్ పల్లి, ఏప్రిల్ 6(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శంకర్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈట్ రైట్ డే లో భాగంగా ఈట్ రైట్ వాక్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం మరియు పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, సరియైన ఆహారం తీసుకోవడం వలన రోగనిరోధక శక్తి, బరువు, నియంత్రణ,మానసిక ఆరోగ్యం,శక్తి తోపాటు ఆరోగ్యకరమైన జీవన శైలిని అనుసరించడానికి ప్రోత్సహిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, కమిషనర్ యోగేష్, కౌన్సిలర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రేవతి,వైద్య,మున్సిపల్ సిబ్బంది మరియు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డిసిసి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొలను హనుమంత్ రెడ్డి



**నిజాంపేట్ ఏప్రిల్ 6(జనంసాక్షి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ డిసిసి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. మర్యాదపూర్వకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించి, వారి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, అలాగే రాజకీయ జీవితంలో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, ప్రజాసేవ పట్ల హరివర్ధన్ రెడ్డి సేవలు చిరస్మరణీయమైనవని ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**ముషీరాబాద్ ప్రతినిధి (జనంసాక్షి):** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న ముషీరాబాద్ నియోజకవర్గ మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, పద్మ దంపతులు పెరిక శ్రీకాంత్, కరీక కిరణ్ , మాన్వి తదితరులు.

## రామంతాపూర్ డివిజన్‌లో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉప్పల్ / రామంతాపూర్, (జనంసాక్షి):** రామంతాపూర్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పార్టీ జెండాను రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆవిష్కరించారు. దేశ నిర్మాణంలో నిస్వార్థంగా సేవలందించిన వ్యవస్థాపక నాయకులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వంగాల సంతోష్ గుప్తా మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలకు పైగా సాగుతున్న బీజేపీ ప్రస్థానం కేవలం రాజకీయ పరిమితిలో కాకుండా దేశభక్తి, జాతీయత అనే భావజాలంతో ముందుకు సాగుతోందని తెలిపారు. తెలంగాణలో ప్రస్తుత పాలనలో అవినీతి పెరిగిందని, ప్రజలను వంచిస్తున్నారని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రమే రాష్ట్రానికి నిజమైన అభివృద్ధి తీసుకురాగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు, ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, అలాగే పార్టీ సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వర్, ముత్తునేని జగదీష్, రేవు నర్సింహా కురుమ, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపల్లి ఉపేందర్, గుండె బిక్షపతి, వెంపటి శ్రీనివాస, సంకూరి కుమార స్వామి, దర్శనల సుధాకర్, ఉలిగొండ నారాయణ దాస్, చంద్రమౌళి, వేముల తిరుపతియ్య, పలుగుల అంజయ్య పటేల్, తమ్మలి రవి, శైలేందర్, సురేష్ శర్మ, ఉమాదేవి, గోసుల మధు, వెంపటి రామ్ రాజ్, రామలింగయ్య, కొమురవెల్లి శేఖర్ పాల్గొన్నారు.

## బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ సరఫరా కేంద్రం ప్రారంభం




**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడం కోసం ఉచితంగా మినరల్ వాటర్ ప్లాంట్ ను బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని రాయపోల్ గ్రామ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం అన్నారు. ఈ మేరకు బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం, రాయపోల్ గ్రామంలోని సూర్యోదయ కాలనీలో బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి ఆదేశాల మేరకు ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం రాయపోల్ గ్రామ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నతమైన చదువులు చదువుకోవాలని బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకునీ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడం కోసం ఉచితంగా మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే వార్డు సభ్యులు మొలుగు అనిత సంజీవ, చిన్నెల్లి శిరీష లింగస్వామి వాటర్ ఫిల్టర్ ఏర్పాటుకు భవన నిర్మాణానికి సొంత నిధులు వెచ్చిం చడం శుభపరిణం అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, ఉప సర్పంచ్ గోదాల శేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అలివేలు, ఉప్పరి గూడ మాజీ ఉప సర్పంచ్ బూడిద నర్సింహా రెడ్డి, రాయపోల్ వార్డు సభ్యులు, పార్టీల నాయకులు, బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# త్యాగాల సిపిఐకి విరాళాలు ఇచ్చి ఆదుకోండి




**-ముత్యాల యాదిరెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్ (జనంసాక్షి):** ప్రజా పోరాటాలతో వందేళ్లు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కు ప్రజలే ముందుకు వచ్చి విరాళాలు అందించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మెట్టు మండల కేంద్రంలో సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక విరాళాల సేకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు ధర్మబిక్షం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ, దేశంలో పీడిత ప్రజల తరఫున నిరంతరం పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఈ పార్టీని బలోపేతం చేయడానికి ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలంటే పార్టీకి ఆర్థికంగా బలపడటం అవసరమని అన్నారు.ఈ నెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో విరాళాల సేకరణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మెట్టు కేంద్రంలో ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని, అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు అందజేశారని చెప్పారు. కార్మికులు, కర్షకులు, పీడిత వర్గాల కోసం సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెట్టు గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ తమ వంతు విరాళాలను అందజేశారు.

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్, మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, ఏషాల నరసింహ, పోన్నాల యాదగిరి, అరుణ, నవనీత, ఈశ్వర్, ధూపం మధు, సుజాత, నిరంజన్, దేవమ్మ, రాములు, రమేష్, యాదగిరి, మధు, వినోద్ నాయక్, వీరేష్, సాయిలు, లక్ష్మణ్, లక్ష్మి మండల కౌన్సిల్ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# దోమలపై యుద్ధం ప్రకటించిన ఎమ్మెల్యే

**దోమల బెడద నుండి ప్రజలను కాపాడండి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**హయత్ నగర్, (జనంసాక్షి):** ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లలో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, పలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్న నేపథ్యంలో "దోమలపై యుద్ధం" కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో ప్రజల పక్షాన నేనున్నాను అని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక భారస నాయకులతో కలిసి నాగోల్ చెరువును పరిశీలించారు. ఆ చెరువులో గతంలో పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకును పూర్తి స్థాయిలో తొలగించడంతో ఎమ్మెల్యే కు చుట్టుపక్కల కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.

**ఈ సందర్భంగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**

మాట్లాడుతూ మార్చి 13వ తేదీన నియోజకవర్గ పరిధిలోని మాన్సూరాబాద్ డివిజన్‌లోని పెద్ద చెరువు, హయత్‌నగర్ డివిజన్‌లోని కుమ్మరికుంట చెరువు, నాగోల్ చెరువులలో పేరుకుపోయిన గుఱ్ఱపుడెక్క ఆకును పరిశీలించానని, అక్కడ ఉన్న వాకర్లు వాకింగ్‌కు రావాలంటే దోమల వల్ల ఎక్కడ విషజ్వరాలు వస్తాయో అని భయపడుతున్నామని తెలిపారు. దోమల ప్రభావం వల్ల చాలామంది ఉదయం, సాయంత్రం పూట వాకింగ్‌కు రావడానికి జంకుతున్నారని చెప్పారు. ఇళ్లలో ఉన్న చిన్న పిల్లలు, పెద్దలు రోగాల బారిన పడుతున్నామని వాపోయారు. వెంటనే సుధీర్ రెడ్డి అధికారులచే మాట్లాడి చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకును తొలగించి దోమల నుండి ప్రజలకు విముక్తి కలిగించాలని కోరిన నేపథ్యంలో పనులు ప్రారంభించారని తెలిపారు. గత భారస ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో, ముందు చూపుతో ఆలోచించి నియోజకవర్గ పరిధిలోని చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకు పేరుకుపోకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. కాలనీవాసుల సౌలభ్యం కోసం దోమల నివారణకు డ్రోన్ల సహాయంతో ప్రయోగాత్మక పరీక్షలు నిర్వహించి, సఫలీకృతం చేశామని చెప్పారు. చెరువుల్లో దోమల వల్ల ఉత్పన్నమయ్యే లార్వాను అరికట్టడానికి వందలాది గంబూజియా జాతికి చెందిన చేప పిల్లలను వదిలి లార్వాను నిర్మూలించామని తెలియజేశారు. డ్రోన్ పరిజ్ఞానం ద్వారా చెరువు మధ్యలోకి వెళ్లలేని ప్రాంతాల్లో కూడా మందులు పిచికారీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సమస్యలపై మరింత దృష్టి సారించాలని కోరారు. కాలనీలలో ఫాగింగ్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నా పిలుపుతో పలువురు భారస నాయకులు తమ సొంత నిధులతో ఫాగింగ్ యంత్రాలను కొనుగోలు చేసి స్ప్రే చేయిస్తున్నారు. ఇప్పటికీ నుండి నియోజకవర్గంలో రాత్రిపూట నిరవధికంగా ఫాగింగ్ కొనసాగుతోందని, ప్రభుత్వం కూడా మరిన్ని ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేసి దోమల బెడద నుంచి ప్రజలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజారెడ్డి, డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చిరంజీవి, చెరుకు ప్రశాంత్ గౌడ్, సీతారాములు, పోచంపల్లి రాజేందర్ రెడ్డి, గుత్తా భాస్కర్ రెడ్డి, వివిధ కాలనీవాసులు, పాల్గొన్నారు.

## కార్మికుడిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ల, ఏప్రిల్ 06 (జనంసాక్షి):** గ్రామపంచాయతీ కార్మికుడి పై దాడి చేసి, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట గ్రామపంచాయతీలో వాటర్ మెన్ గా, డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న చాకలి మల్లయ్య అనే గ్రామపంచాయతీ కార్మికుడి పై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి హత్య చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, గ్రామపంచాయతీ యూనియన్ చేవెళ్ల మండల అధ్యక్షులు కే.నరసింహ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికుడి పై విచక్షణ రహితంగా దాడికి పాల్పడి హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ కార్మికుడి హత్యకు కారణమైన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు.

## ప్రశ్నించే గొంతుకలు బిజెపి కౌన్సిలర్లు

**వికారాబాద్ అసెంబ్లీ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు**



**వికారాబాద్ ఏప్రిల్ 6, (జనంసాక్షి):** వికారాబాద్ మున్సిపల్ కౌన్సిల్ లో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన నలుగురు (4 గురు) బిజెపి కౌన్సిలర్లను సన్మంచిన వికారాబాద్ బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ -వడ్ల నందు, మున్సిపల్ కౌన్సిల్ లో ప్రమాణ స్వీకారం చేసిన వికారాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు 33వ వార్డు కౌన్సిలర్ బిజెపి కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ అనిల్ యాదవ్, 5 వ వార్డ్ కౌన్సిలర్ స్రవంతి శ్యామ్ రెడ్డి, 24వ వార్డ్ కౌన్సిలర్ రుచిత సాయి చరణ్ రెడ్డి, 28వ వార్డు కౌన్సిలర్ లావణ్య సురేందర్ లను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ పట్టణ ప్రజల సమస్యలను , వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే స్పందించి కౌన్సిల్ లో మాట్లాడి ప్రజల తరపున పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి, మల్లారెడ్డి, నర్సిములు, రాంచందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనీష్ పాల కేంద్రము టీ పాయింట్

### టిఫిన్ సెంటర్ ప్రారంభం



**వికారాబాద్ ప్రతినిధి (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆలంపల్లి రోడ్డు మనీష్ పాలకేంద్రం టీ పాయింట్ టిఫిన్ సెంటర్ ను హోటల్ యాజమాని శంకరయ్య బిఆర్ఎ స్ పార్టీ సీనియర్ నాయకుడు స్థానిక కౌన్సిలర్ మాచన్నపల్లి జ్యోతి సురేష్‌లతో కలిసి సోమవారం ఆయన ప్రారం భిం చారు ఈ సందర్భంగా మాచన్నపల్లి సురేష్ మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో రుతికరమైన నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో నూత నంగా టిఫిన్ సెంటర్ ప్రారంభించామని ఆయన అన్నారు వినియోగదారులకు రుచులకు అనుగుణంగా టిఫిన్ తయారీ స్వచ్ఛమైన నెయ్యితో ఆహార పదార్థాలు తయారు చేయడమే వీరి లక్ష్యం ప్రజలందరికీ అందుబాటు ధరలకు లభించేలా సేవలం దించాలని సూచించారు ఈ కార్యక్రమంలో హోటల్ నిర్వాహకుడు మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని శాసిస్తుంది యువతరమే



మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు





**ముషీరాబాద్, (జనంసాక్షి):** ప్రపంచమంతా యువతపట్ల విశ్వాసాన్ని కలిగి ఉందని, నేడు ఎన్నో రకాల ఆవిష్కరణలతో ప్రపంచాన్ని శాసిస్తుంది యువతరమే నని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కొంటూనే యువత తమ బాధ్యతలను నిర్వర్తిస్తుందని చెప్పారు. ఈ మేరకు సోమవారం బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్లో దుర్గాబాయ్ దేశముఖ్ ఫిజియో థెరపి కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత దేశం ఒకప్పుడు విశ్వ గురువుగా ఉండేదనీ, ఐక్యత లేని కారణంగా బ్రిటిష్ వారు వచ్చి మన దేశాన్ని ఆక్రమించి పాలించారని తెలిపారు. మళ్లీ విశ్వ గురువుగా భారత్ ఉండాలనే సంకల్పంతో ప్రధాని నరేంద్రమోడీ 2047 లక్ష్యంతో వికసిత్ భారత్గా తీర్చిదిద్దడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. అందుకు యువత నడుం బిగించి మన దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మన దేశం ఎన్నో సంస్కృతులకు నిలయమని, ఐకమత్యంతో పోటీ పడాలని సూచించారు. మారుతున్న పరిస్థితులను బట్టి ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చునని, తల్లిలాంటి మాతృభాష మాత్రం అన్నింటికంటే ముందు ఉండాలన్నారు. యువత 45% వివిధ రకాల మానసిక శారీరక సమస్యలతో బాధపడుతున్నారని, శారీరక ఆరోగ్యం కోసం మానసిక ఉల్లాసం, ఆరోగ్యానికి ఎక్సర్సైజ్, యోగ తప్పనిసరిగా చేయాలని సూచించారు. జింక్ ఆహార పదార్థాలను పూర్తిగా కట్టడి చేయాలని, మన బియ్యం, రాగులు, సజ్జలు, పెరుగు వంటి సంప్రదాయ దినుసులతో వండిన పదార్థాలను తింటే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఇంట్లో పిల్లలు తల్లిదండ్రులు, పెద్దలతో మాట్లాడినప్పుడే అన్ని రకాల విషయాల పట్ల అవగాహన పెరుగుతుందని చెప్పారు. అనంతరం దుర్గాబాయ్ దేశ్ ముఖ్ మహిళా సభ (డిడిఎమ్ఎస్) అధ్యక్షురాలు ఉషాకంద మాట్లాడుతూ పూర్వ ఆంధ్ర మహిళా సభ గతంలో చేపట్టిన, పస్తుతం కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు, వైద్య, విద్యా సంస్థలు తదితర వాటి గురించి వివరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హైదరాబాద్ లోని విద్యానగర్, మహబూబ్నగర్ లోని ఫిజియో థెరపి కళాశాలల వైద్య విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యమంలో డిడిఎమ్ఎఎస్ ట్రస్ట్ బోర్డు సభ్యుడు, ఏపీ విశ్రాంత చీఫ్ సెక్రెటరీ ఐవైఆర్ కృష్ణారావు, ఉపాధ్యక్షురాలు లక్ష్మిసుందరి, దుర్గాబాయ దేశముఖ్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వైఎస్ఎన్ మూర్తి, ఫిజియో థెరపి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల కోసం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ :మల్లారెడ్డి



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** బడుగు, బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గుర్తు చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం బాలంరాయి లో మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు నిర్వహించారు. కార్యక్రమానికి మల్లారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం,ప్రజల సమాన హక్కుల కోసం జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఎండల తీవ్రత దృష్ట్యా ఒకే పూట పని విధానం అమలు చేయాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల, ఏప్రిల్ 06 (జనంసాక్షి):** మున్సిపల్ కార్మికులకు ఎండల తీవ్రత దృష్ట్యా ఒకే పూట పని విధానం అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ కు మున్సిపల్ కార్మికులకు ఒకే పూట పని విధానం అమలు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. ఎండల తీవ్రత దృష్ట్యా కార్మికులకు ఒకే పూట పని విధానం కల్పించాలని డిమాండ్ చేశారు. చాలామంది కార్మికులు విధి నిర్వహణలో భాగంగా అనేక ప్రమాదాలకు గురవుతున్నారని, అయినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. అకారణంగా కార్మికుల వేతనాలలో కోత విధిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. కార్మికులకు ఈఎస్ఐ కార్డు, పే స్లిప్పులు, సబ్బులు, నూనెలు, వాటర్ మెన్లకు పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, చేవెళ్ల మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు గంగారం నరేష్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరేష్, ఉపాధ్యక్షులు కిష్టయ్య, దస్తగిరి, మాణిక్యం, జనార్ధన్, మహేందర్, ఎల్లయ్య, భాస్కర్, జయరాజ్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధికార ప్రతినిధి హరివర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన నాయకులు



**శామీర్ పేట్, ఏప్రిల్ 6(జనంసాక్షి):** కండ్లకోయ నిమ్మల కన్వెన్షన్‌లో టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మ దిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, సహకార,చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ కోలన్ హనుమంతు రెడ్డి ,జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, తదితర నాయకులు హాజరై సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల విశ్వాసంతో అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన బిజెపి

కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని హయత్ నగర్ అను మగల్ శివాలయం, హయత్ నగర్ హైవే బావార్చి ,పెద్దమ్మ దేవాలయం, రంగ నాయకుల గుట్ట, భాగ్యలత మెయిన్ రోడ్, భూలక్ష్మి నగర్, శారదా నగర్, సుభద్ర నగర్, కమలా నగర్, ముదిరాజ్ కాలనీ, ఆంధ్ర కేసరి నగర్, తదితర కాలనీలలో అధ్యక్షునితో కలిసి, తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పథకాన్ని ఆవిష్కరించి, కార్యకర్తలకు మిఠాయిలు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశభక్తి, జాతీయత, సుశాసనం అనే మహోన్నత సిద్ధాంతాలతో 1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ, ప్రారంభం లో చిన్న పార్టీగా ఉన్నప్పటికీ, ప్రజల విశ్వాసంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీలలో ఒకటిగా ఎదిగిందని వారు తెలిపారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ భావజాలానికి ప్రేరణగా, అటల్ బిహారీ వాజపేయి దూరదృష్టి నాయకత్వం, లాల్ కృష్ణ ఆడ్వాణి కృషితో పార్టీ దేశవ్యాప్తంగా బలమైన స్థానం సంపాదించిందని వారు పేర్కొన్నారు. నేడు నరేంద్ర మోదీ నాయకత్వంలో అభివృద్ధి, పారదర్శకత, సంక్షేమం ప్రధాన



లక్ష్యాలుగా తీసుకొని దేశాన్ని ముందుకు నడిపిస్తూ, ప్రతి వర్గానికీ న్యాయం జరిగేలా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని వారు వివరించారు. గ్రామీణాభివృద్ధి నుండి డిజిటల్ ఇండియా వరకు, స్వచ్ఛ భారత్ నుండి ఆత్మనిర్భర్ భారత్ వరకు---ప్రతి రంగంలో దేశాన్ని బలోపేతం చేసే దిశగా పార్టీ కృషి కొనసాగుతోందని వారు విసిదీకరించారు. ప్రతి కార్యకర్త నిబద్ధత, త్యాగం, సేవా భావంతో పార్టీ మరింత శక్తివంతంగా ఎదగాలని వారు కోరుకున్నారు. భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధి, ప్రజా సేవే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న పార్టీ అని, ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. దేశాన్ని శక్తివంతమైన, స్వాభిమాన భారతంగా తీర్చిదిద్దడంలో బీజేపీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. హయత్ నగర్ డివిజన్‌లో పార్టీని బలోపేతం చేయడంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందా చారి, మహిళా అధ్యక్షురాలు గీత, సీనియర్ నాయకురాలు పార్వతి, నాయకులు డాక్టర్ అప్పారావు, వస్పరి వెంకటేష్, ఎర్ర శ్రీకాంత్, మర్రి మధుసూదన్, లింగ రెడీ, సురేష్, వెంకట్ రెడ్డి, అమల్ నాయక్, సూర్య నాయక్, బాలు నాయక్, మొగులయ్య, శంకర్ నాయక్, అంజయ్య, రమేష్, రితిక్, రాజా శేఖర్, విష్ణు, మహిళా నాయకులు సుజాత, సైదమ్మా, బీజేవైఎం నాయకులు ప్రేమ్, అఖిలేష్, ప్రణవ్, అభిలాష్, పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

- దేశ సేవే లక్ష్యంగా ఏర్పడిన పార్టీ భారతీయ జనతా పార్టీ
- చేవెళ్ల మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి



**చేవెళ్ల, ఏప్రిల్ 06 (జనంసాక్షి):** దేశసేవే లక్ష్యంగా ఏర్పడిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని చేవెళ్ల మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల పట్టణ కేంద్రం లో బీజేపీ పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేయడం జరిగింది. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యక్రమం ప్రారంభంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, భారత మాతకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం పార్టీ వ్యవ స్థాపకులు అటల్ బిహారీ వాజపేయి, ఎల్.కె.అద్వానీని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సేవే లక్ష్యంగా ఏర్పడిన భారతీయ జనతా పార్టీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీగా ఎదిగిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో భారతదేశం మొత్తం కూడా బీజేపీ అధికారం లోకి వస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పార్టీ కోసం పని చేయాలని అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కౌన్సిలర్స్ పేదోళ్ల దయాకర్, మనీషా అనంత్ రెడ్డి, మీనాక్షి సత్యనారాయణ, బీజేపీ నాయకులు మాణిక్య రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, అశోక్, పత్తి సత్యనారాయణ, విఠల్ రెడ్డి, జయశంకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, రమణా రెడ్డి, సత్యనారాయణ, బాలయ్య, మధుసూధన్ రెడ్డి, రిషికేశ్, శివ రామ్, చందు, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మచ్చెందర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అభిలాష్, మహిపాల్ రెడ్డి, పాగా వెంకటేష్, క్రిష్ణా రెడ్డి, పవన్, కరుణాకర్, ప్రకాష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితమైన క్వాలిటీ కేర్ సౌర విద్యుత్ ఒప్పందాలు




**ఖైరతాబాద్, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** దేశంలో ప్రముఖ ఆరోగ్య సేవల సంస్థ క్వాలిటీ కేర్ ఇండి యా లిమిటెడ్ గ్రీన్ ఎనర్జీ వైపు కీలక అడుగు వే సిందని క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మే నేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా సోమవారం నగరం లో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్ క్యాప్టివ్ సోలార్ ప్రాజెక్ట్ లో భాగంగా ఏఎం పిఐఎన్ ఎనర్జీ, రేడియన్స్ రెన్యూవబుల్స్ సంస్థల తో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు.పర్యా వరణ ప్రయోజనకరమైన ఈ ప్రాజెక్ట్ ఒప్పందాల ద్వారా మొదటి దశలో ఒడిశా, ఛత్తీస్గఢ్, మహారా ష్ట్ర రాష్ట్రాల్లోని ఐదు ఆసుపత్రులకు సౌర విద్యుత్ సరఫరా ప్రారంభం అవుతుందని తెలిపారు. 30 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంగా దీర్ఘకాలికంగా 80 శాతం గ్రీన్ ఎనర్జీ వినియోగంతో విద్యుత్ ఖర్చుల్లో సుమారు 20 శాతం తగ్గింపు దిశగా అడుగు వేస్తున్నట్లు చెప్పారు. రెండో దశలో ఆంధ్రప్రదేశ్, తమిళ నాడు, మూడో దశలో కేరళ, నాలుగో దశలో మధ్య ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు చేర్చబడతాయని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో చిన్నారి అక్కడికక్కడే మృతి

**కొడంగల్ , (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదం లో ఓ చిన్నారి మృతి చెందిన సంఘటన కొడంగల్ లో చోటు చేసుకుంది. కొడంగల్ ఎస్సై జీ.వి.సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు కొడంగల్ పట్టణంలోని కార్గిల్ కాలనీకి చెందిన రెహానా బేగం (50), చాంద్ పాషా దంపతులు. వీరికి సంతానం లేకపోవడంతో ఆయేషా (5) అనే అమ్మాయిని దత్తత తీసుకున్నారు. చిన్నారి ఆయేషా కొడంగల్ పట్టణంలోని ఆల్మాస్ పాఠశాలలో ఎల్ కే జీ చదువుతోంది. ఈ సంఘటనపై రెహానా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి

- పడకల్ లోని డ్వాక్రా మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన
- గ్రామ అభివృద్ధికి సుమారు కోటి 25 లక్షలు నిధులు కేటాయింపు
- మెడికల్ క్యాంపును పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రజా పాలనలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పడకల్ గ్రామంలో సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తో కలిసి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు.అనంతరం రూ,10 లక్షలతో డ్వాక్రా మహిళా సంఘం భవన నిర్మాణానికి ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ,అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.వేసవిలో నీటి ఎద్దడి సమస్యల నివారణకై విద్యుత్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. మండలంలో ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉంటే నేరుగా తనకు సమాచారం ఇవ్వాలని,లేదా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకురావాలని సూచించారు.వారం రోజులలో విద్యుత్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. పడకల్ గ్రామ అభివృద్ధికి కోటి 25 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.పడకల్ నుండి తలకొండపల్లి,కి వెళ్లే బిటి రోడ్డు గుంతలమయంగా కావడంతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు తెలపడంతో ప్యాచ్ వర్క్ కు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజీలు,పశువుల ఆసుపత్రి, ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి,సిమెంట్ స్తంభాల పునరుద్ధరణ పనులను చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యాట గీత నరసింహా,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రమాదేవి, మాజీ ఎంపిటిసిలు నరసమ్మ,రమేష్,మాజీ సర్పంచులు శ్రీశైలం,రమేష్ యాదవ్,నాయకులు ఆవాంచ నరసింహారెడ్డి,పిఆర్ఏఈ పరమేష్, ఏపీఎం రామస్వామి ,వార్డు సభ్యులు,మహిళా సంఘం సభ్యులు ,ప్రజలు, పాల్గొన్నారు.

# హోప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధి పి జె ఆర్ స్టేడియంలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ కొండా విజయ్ కుమార్ చలివేంద్రాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మొదటి రోజులో భాగంగా ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు కొంతమందికి ఆయన చలివేంద్రం నీళ్లను తాగించి సేద తీర్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారానికే ఎండాకాలం ఎండలు మండిపోతున్నాయని, ప్రజలు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉదయం 9 గంటల వరకు భానుని భగభగలు, వాతావరణం వేడెక్కి సూర్యుడి ప్రభావం కనిపిస్తుండడంతో బయట తిరగలేని పరిస్థితి నెలకొంది అన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వడదెబ్బతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని చైర్మన్ కొండా విజయ్ హెచ్చరించారు. వేసవికాలంలో శేరిలింగంపల్లి పరిధిలో స్థానిక ప్రజలు, ప్రయాణికులు, చిరు వ్యాపారులను దృష్టిలో ఉంచుకొని గత 11 సంవత్సరాలుగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు రెడ్డి ప్రవీణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్, శాంతిభూషణ్ రెడ్డి, మారం వెంకట్, శంకర్ ముదిరాజ్, మారం ప్రసాద్, శ్రీను, పిజెఆర్ స్టేడియం వాకర్స్ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## గగన్ పహడ్‌లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాజేంద్రనగర్,(జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గగన్ పహడ్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పార్టీ స్థాపన, విజయ ప్రస్థానం గురించి వివరించి, నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, జోగు రవి, వెంకట్ రమణ గుప్తా, బొమ్మ రాజు నర్సింహా, జి శ్రవణ్, హరి కిషన్, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కౌన్సిలర్

**రూ.5 లక్షలతో మట్టి రోడ్డు పనులకు శ్రీకారం**



**చేవెళ్ల, (జనంసాక్షి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవునిఎర్రవల్లి వార్డులో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ మరో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు దేవునిఎర్రవల్లి నుంచి ఊరెళ్ల రోడ్డులోని సాగర్ కాలేజీ వరకు సుమారు రూ.5 లక్షల వ్యయంతో మట్టి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత అని, వార్డు అభివృద్ధి కోసం మరిన్ని పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు సామ మాణిక్య రెడ్డి, మాజీ సర్పంచ్ కంకంటి శ్యామలయ్య, వార్డు నాయకులు సామ విట్టల్ రెడ్డి, మంగలి నర్సింలు, పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ సందర్భంగా బూర్గుల గ్రామంలో జెండా ఆవిష్కరణ



**ఫరూఖ్‌నగర్ (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామములో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బూర్గుల గ్రామంలో దేశభక్తి ఉత్సాహం నిండిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర సందర్భంలో బిజెపి గ్రామ అధ్యక్షులు శ్రీ లింగారం యాదయ్య గౌడ్, కె నర్సిములు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ దేశ సేవ, సుశాసనం, అభివృద్ధి లక్ష్యాలతో నిరంతరం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రతి కార్యకర్త దేశాభివృద్ధికి తన వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సేవే మా ధర్మం దేశమే మా లక్ష్యం అనే నినాదంతో గ్రామంలోని కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో, బిజెపి నాయకులు వార్డ్ మెంబర్ కె హరిశ్వర్,ఫరూఖ్ నగర్ మండల బిజెపి ఉపాధ్యక్షులు కృష్ణా ముదిరాజ్, అరుణ్ హాజరి రామచంద్రారెడ్డి, రమేష్, శ్రీకాంత్ కమ్మరి రాములు, వెంకటేష్,శేఖర్,మహేష్, గణేష్ లు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బొంరాస్ పేట, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని భూ లక్ష్మమ్మ చౌరస్తా,మెట్లకుంట గ్రామంలో సోమవారం బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ నాయకులు బిజెపి జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాబాయ్య నాయుడు,నాగురావు, జగదీష్, ముకుందం, జగదీశ్వర్, అనిల్,రాజు నాయక్, మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## దరికిందితాండ,మదన్ పల్లి పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి హరిలాల్



**బొంరాస్ పేట, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** మండల విద్యాధికారి హరిలాల్ సోమవారం మండల పరిధిలోని దరికింది తండా ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.అనంతరం టాయిలెట్స్,కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం మదనపల్లి ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ప్రహరి గోడ నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు భవనం పై నుండి పడి వాచ్ మెన్ మృతి



**హయత్ నగర్ ఏప్రిల్ 6 (జనంసాక్షి):** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ద్వారకమై నగర్ కాలనీలో నూతన భవన నిర్మాణంలో వాచ్ మెన్ గా పనిచేస్తున్న తాళ్ళపుసలపల్లి గ్రామం, కేసముద్రం మండలం, మహబూబాబాద్ జిల్లా వాస్తవ్యులు మాదగాని శ్రీరాములు వయస్సు 44 సం. 4 వ అంతస్తు భవనం పై నుండి ప్రమాదవశాత్తు జారి పడడంతో గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకుని వెళ్లగా అప్పటికే చనిపోయినట్లు డ్యూటీ డాక్టర్ నిర్ధారించాడని, వనస్థలిపురం ఎస్హెచ్ఓ రవిబాబు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించామని రవిబాబు తెలియజేశారు.

## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవంతో జెండా ఆవిష్కరణ



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** హైదర్షాకోట 123వ డివిజన్ పరిధిలోని బూత్ నంబర్ 136లో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పీరం చెరువులో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బూత్ అధ్యక్షులు బండ రమేష్, దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ అధ్యక్షులు కొండె మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు బండ నరేష్ యాదవ్, భగవంత్ రెడ్డి, ముకేశ్, శివ, దీపక్ యాదవ్, మనోజ్ యాదవ్ పాల్గొన్నారు.

## షేక్‌పేట్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రాక్‌సూట్‌ల పంపిణీ



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** షేక్‌పేట్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో గత నెల నిర్వహించిన 7వ జూనియర్, 8వ యూత్ స్త్రీ, పురుషుల రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ప్రోత్సాహంగా ట్రాక్‌సూట్‌లు అందజేశారు. ఈ ట్రాక్‌సూట్‌లను ఎన్‌ఎంఎం కన్స్ట్రక్షన్ ఎం.డి. అబ్దుల్ సలాం భాయ్ స్పాన్సర్ చేశారు. మొత్తం 56 మంది బాక్సర్లు, కోచ్‌లకు ట్రాక్‌సూట్‌లు పంపిణీ చేయగా, జూనియర్ జట్టు మహారాష్ట్రలో, యూత్ జట్టు అస్సాంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అబ్దుల్ సలాం స్వయంగా ట్రాక్‌సూట్‌లను అందజేశారు. సహకారం అందించినందుకు బాక్సర్లు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జాతీయస్థాయి పోటీల్లో పథకాలు సాధిస్తే నగదు బహుమతులు అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వినేష్ బాబు, వంశీ, కోచ్‌లు దుర్గ ప్రసాద్, సత్యనారాయణ, రాజేష్, శివకుమార్, సురేష్, సన్నీ పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ప్రజల విశ్వాసాన్ని గెలిచింది

### బీజేపీ మండల అధ్యక్షుడు యాదిష్



**మహేశ్వరం, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** బీజేపీ పార్టీ ప్రజల విశ్వాసాన్ని గెలిచిందాన్ని మహేశ్వరం మండలం బీజేపీ అధ్యక్షుడు యాదిష్ అన్నారు. సోమవారం బీజేపీ పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహేశ్వరం మండలంలోని పలు గ్రామాలలో బీజేపీ పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల యాదిష్ మాట్లాడుతూ...బీజేపీ పార్టీ దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, రైతు సాధికారత, మహిళా అభ్యున్నతికి కోసం కృషి చేస్తుందన్నారు. బూత్ స్థాయిలో బీజేపీ పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాపయ్య గౌడ్, సుదర్శన్ రెడ్డి, యాదయ్య గౌడ్, సుదర్శన్ యాదవ్, కుండే వెంకటేష్, చంద్రయ్య గౌడ్, శ్రావణ్ కుమార్, అనంతయ్య గౌడ్, ఉపేందర్, రఘువీర్, పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలు కలిగిన రాజకీయ పార్టీ బిజెపి: కసిరెడ్డి భాస్కర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (జనంసాక్షి):** ప్రస్తుత ప్రపంచ రాజకీయాలలో అత్యంత నీతివంతమైన, నైతిక విలువలతో కూడిన రాజకీయ పార్టీగా భారతీయ జనతాపార్టీ బాసిల్లుతోందని పార్టీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చందానగర్ డివిజన్ అధ్యక్షులు జి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో శ్రీరాంనగర్, చందా నగర్‌లో నిర్వహించిన వేడుకలకు సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భాజపా జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ గావించారు. అనంతరం మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ, జాతీయ హోంశాఖా మంత్రి అమిత్ షా నేతృత్వంలో భారతదేశం మునుపెన్నడూ లేనంత నిర్మాణాత్మక అభివృద్ధిని సాధిస్తుందని, ప్రపంచ అగ్రరాజ్యాలలో ఒకటిగా నిలబడగలిగింది అంటే ఆ చలవ ఆ ఇరువురి మహనీయులదేనని ఆయన కొనియాడారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో ప్రతి భారతీయ బిడ్డ కులమతాలకతీతంగా రాష్ట్ర ప్రగతిని కోరుకొని భారతీయ జనతా పార్టీని అఖండ మెజార్టీతో నగరం పీఠంపై సగర్వంగా నిలపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో నాయకురాలు కసిరెడ్డి సింధూ రెడ్డి, వనమా శ్రీనివాస్, గూడూరు త్రినాథ్, అమరేంద్ర ప్రతాప్ సింగ్, శ్రీనివాస్ ముదిరాజ్, దేవకి, అరవింద్, మహేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఉమాశంకర్, మోహన్ రావు, సోమ రమేష్, ఎర్రం అంజయ్య గుప్తా, భావన రుషి పాల్గొన్నారు.



**భాజపాతోనే దేశ సౌభాగ్యం... పార్టీ ఆవిర్భావ సమావేశంలో అజిత్ సేనాపతి"**

ప్రస్తుతం భారతదేశ అత్యంత కఠినమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని, ప్రపంచ పటంపై కీర్తిని మూటగట్టుకుంటున్నా కొన్ని అంతర్గత విచ్ఛిన్న శక్తులు కుయుక్తులు పని దేశ సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని, నిజమైన భారత దేశ సౌభాగ్యం కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ సేనాపతి పేర్కొన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చందా నగర్, హఫీజ్పేట్ డివిజన్ పరిధిలో బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి సోమవారం ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సామాన్యుడి కేంద్రంగా నిజాయితీతో కూడిన పరిపాలనను అందించడంతోపాటు రాష్ట్రంలోని నిరుపేద వర్గాల సమాచారం సేకరించి వారి సంక్షేమానికి నిర్ణయాత్మకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ... రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని మరే రాష్ట్రం చేరుకోలేనంతగా అభివృద్ధి పథం వైపు నడిపించాలన్నదే ప్రస్తుత భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎజెండా అని అన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు ఆచరణ సాధ్యంకాని హామీలను ప్రజల పైకి వెదజల్లుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేస్తున్నారని, ఇలాంటి నాయకులను రాజకీయంగా ఎదగకుండా... నిరుపేదల జీవితాలతో చెలగాటం ఆడకుండా ప్రజలు భారతీయ జనతా పార్టీని ఆదరించి తుచ్ఛ రాజకీయాలకు స్వస్తి పలకాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ పెట్ డివిజన్ పార్టీ ఉపాధ్యక్షులు త్రిపాఠి ప్రసాద్ పాత్రో, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో పారిశుద్ధ్య కార్మికులకు వేతనాల పెంపు ఆమోదం

**శంషాబాద్, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** పారిశుద్ధ్య విభాగం బలోపేతం, కార్మికుల సంక్షేమం కోసం జీహెచ్ఎంసీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కమిషనర్ కె.చంద్రకళ పేర్కొన్నారు. సోమవారం శంషాబాద్ జోన్ పరిధిలోని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. గతంలో మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తూ ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాల పెంపుకు ఆమోదం లభించిందని ఆమె అన్నారు. ఇప్పటివరకు పాత మున్సిపాలిటీ వేతనాల ప్రకారం జీతాలు పొందుతున్న కార్మికులకు ఇకపై జీహెచ్ఎంసీ ప్రమాణాల ప్రకారం వేతనాలు చెల్లించనున్నారు. ఈ నిర్ణయం వల్ల కార్మికుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు వారి కుటుంబాలకు భద్రత కలుగనుంది. నగర పరిశుభ్రత, ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సేవలను గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. శంషాబాద్ జోన్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అభినందనలు తెలియజేశారు. పారిశుద్ధ్య విభాగం బలోపేతం, కార్మికుల సంక్షేమం కోసం జీహెచ్ఎంసీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జోనల్ కమిషనర్ తెలిపారు.

## గడ్డమీది గంగారంలో గాలికుంటు టీకాల శిబిరం

**- ఉచితంగా పశువులకు వ్యాధి నివారణ టీకాలు.**



**ధారూర్ ఏప్రిల్ 06 (జనంసాక్షి):** మండల పరిధిలోని గడ్డమీది గంగారం గ్రామంలో పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు ఉచితంగా గాలికుంటు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంటు లక్ష్మిఅంజయ్య. జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ సదానందం. పాల్గొని ఈ సందర్భంగా జిల్లా పశువైద్య అధికారి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ తమ తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు టీకాలు వేయించాలని సూచించారు. అలాగే అన్ని పశువులను ఈనాఫ్ పోర్టల్‌లో నమోదు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగసముందర్ పశువైద్య అధికారి డా. బాబ్జి రామ్. అటెండర్లు రాములు. మధులత. గోపాల మిత్ర శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బిటీ రణదివే ఆశయాలను కొనసాగిద్దాం

### ఆలేటి ఎల్లయ్య

**హయత్ నగర్, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** వనస్థలిపురం లోని రైతు బజార్ వద్ద సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణధివే 36వ వర్ధంతి వర్ధంతి సభ కు సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య ముఖ్యఅతిథిగా హాజరై, వారి చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ బీటీ రణదీవే ఆనాడు కార్మికుల, కర్షకుల హక్కుల కోసం స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు, కార్మికుల, ప్రజల సమస్యల పైన నిరంతరం పోరాటం చేసిన నాయకులు ఆయన అని అన్నారు. భారత కార్మికోద్యమ నిర్మాతల్లో ఒకరు, భారత కమ్యూనిస్టు ఉద్యమ అగ్రజులు కామ్రేడ్ బి.టి రణదివె అని తెలిపారు. అసమాన్య పోరాట యోధుడైన సీపీఐ(ఎం) అగ్రనేత రణదీవే 1904 డిసెంబర్ 19న, మహారాష్ట్ర లోని బొంబాయి లో జన్మించి బ్రిటిష్‌కు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. బ్రిటిష్ కాలంలోనే బొంబాయిలో కార్మిక సంఘాలు స్థాపించి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. భారత దేశంలో మొట్టమొదటి అఖిల భారత ట్రేడ్ యూనియన్ (ఎఐటియుసి) జాతీయ నాయకుడిగా, 1970లో ఏర్పడిన నాటి నుండి 1991 వరకు సెంటర్ ఆఫ్ ఇండియన ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. 1931లో గాంధీజీ బొంబాయిలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తున్న సమయంలో బిటిఆర్ ధైర్యంగా వేదిక ఎక్కి భగత్ సింగ్ ఉరి శిక్ష, మీరట్ కుట్ర కేసు విషయంలో గాంధీజీ వైఖరిని బహిరంగంగానే విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మికవర్గ ప్రయోజనాల కోసం 1970లో సిఐటియు ఆవిర్భవించిన నాటి నుండి సిఐటియు జాతీయ అధ్యక్షుడిగా బిటిఆర్ అనేక ఐక్య వేదికల ఏర్పాటుకు కృషి చేశారు. ఎన్నో కార్మిక, రైల్వే పోరాటాలు నిర్వహించి, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. 1990 ఏప్రిల్ 6 తేదీన వారు మన నుండి దూరమయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, మన్యం రాధమ్మ, రాథోడ్, అంజి నాయక్, ఎల్ పద్మ, రైతు బజార్ సిరి వ్యాపారస్తులు భారతమ్మ, వరలక్ష్మి, జయమ్మ, నిర్మల, పాల్గొన్నారు.

